రాగం : తాళం : గానం :

రచన : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం సంగీతం : కె. రామాచారి

## 106. ఏరాగమైనా

ప || ఏ రాగమైనా అనురాగమే

ఏ భావమైనా మధుర భావమే || ఏరాగమైనా ||

చ || 1 అందెలు రవళించగా డెందము పులకించగా ఆశల ఉయ్యాల లూగ

నాలో సాగు ఆలాపన సురాగాన సరాగాలు పాడగ

ఆనందాల అన్వేషణ, నిరంతరం వసంతమై చేరగ

పదములెన్నొ పలుకగా వలపు మధువు లొలుకగా

హృదంతాల మరందాలు నింపినది || ఏరాగమైనా ||

చ || 2 ఆమని కనిపించగా.. నా మది పులకించాగా

ఈ వని మధుమాసమేగా

ఝుం, ఝుం తనన రాగాలతో శృతిలయల సంగమాలు సాగగ

సుస్వరభావ తాళాలతో, స్వరంగళం మేళవించి సాగగ

ఝురులు జతులు వాడగ, విరులు నాట్య మాడగ

దిగంతాల, దిశాంతాల నిండినది || ఏరాగమైనా ||